# సెషన్ – 2

## విద్యా ప్రమాణాలు – వార్షిక ప్రణాళిక

# సాంఘిక శాస్త్రంలో సాధించాల్సిన సామర్థ్యాలు

## 1. విషయావగాహన

- పాఠ్యాంశాలలోని భావనలను అర్థంచేసుకొని సొంతంగా వివరించడం, ఉదాహరణలివ్వడం, పోలికలు బేధాలు చెప్పడం, కారణాలు చెప్పడం, వివరించడం, విశ్లేషించడం, ఊహించడం, వర్గీకరించడం.

## 2. ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం

- పాఠ్యాంశాన్ని చదివి అందులోని విషయాన్ని అర్థం చేసుకొని వివిధ సందర్భాలలో పొందిన అనుభవం ఆధారంగా వ్యాఖ్యానం చేయగలగాలి.
- పిల్లలు తమ తమ అభిప్రాయాలను సొంతంగా వ్యక్తం చేయాలి.
- ప్రశ్నకు జవాబులు ఇవ్వడం కాకుండా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని వ్యాఖ్యానించాలి.

# 3. సమాచార నైపుణ్యాలు

- అవసరమైన సమాచారాన్ని సేకరించాలి.
- సేకరించిన సమాచారాన్ని పట్టికల రూపంలో నమోదు చేయాలి.
- సమాచార పట్టికలను పరిశీలించి విశ్లేషించాలి.
- విశ్లేషణ ఆధారంగా నిర్ధారణ చేసి నివేదికను రూపొందించాలి.

## 4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించుట

- పాఠ్యాంశంను నిత్యజీవితానికి సంబంధించిన అంశాలతో జోడించాలి.
- పాఠ్య విషయానికే పరిమితం కాకుండా సమకాలీన అంశాలను విశ్లేషించగలగాలి.
- సమకాలీన/ సామాజిక అంశాల గురించి పిల్లలు ప్రశ్నించగలగాలి.
- పిల్లలకు ప్రశ్నించే అవకాశం కల్పించి ఆలోచించే విధంగా చేయాలి.

# 5. పట నైపుణ్యాలు

- పట నైపుణ్యాలలో 3 అంశాలుంటాయి.

1. పటాలు గీయడం (Map Drawing )
2. పటాలు చదవడం (Map Reading)
3. పటాలలో గుర్తించడం. (Map Pointing)

- పిల్లలు పటాలను గీయగలగాలి. ఉదా॥ తరగతి గది మొదలుకొని ప్రపంచ పటం వరకు
- ఇచ్చిన పటాలను పరిశీలించి విశ్లేషించగలగాలి. ఉదా॥ 9వ తరగతిలోని 12వ పాఠం పేజీ నెం.145లోని ఇటలీలోని ప్రాంతాల పటం పరిశీలించండి.
- *పిల్లలు పటాలలో ఇచ్చిన ప్రదేశాలను గుర్తించగలగాలి.*
- *పట నైపుణ్యాలు సాధించడం వల్ల విషయం సులభంగా అర్థమవుతుంది.*

# 6. ప్రశంస సున్నితత్వం

- పాఠ్యబోధన ద్వారా పిల్లల్లో “తోటి వారితో కలిసి పనిచేయుటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించటం, స్వేచ్ఛగా ప్రశ్నించటం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి లక్షణాలు, వైఖరులు అలవర్చడం ద్వారా ప్రశంస / అభినందన అనే విద్యా ప్రమాణం సాధించగలం.

- పిల్లలచే వివిధ సమస్యలపై తమ స్పందనను తెలిపే నినాదాలు, పోస్టర్లు, కరపత్రాలు తయారు చేయించవచ్చు.
- వివిధ సమస్యలపై విశ్లేషణ చేస్తూ పత్రికలకు, అధికారులకు లేఖలు రాయించవచ్చు.
- స్వేచ్ఛ , సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, దేశ సమైక్యత వంటి రాజ్యాంగ పరమైన విలువలు కూడా పెంపొందించాలి.

- సభలు, సమావేశాల్లో, పాల్గొనేలా ప్రోత్సహించాలి.
- జీవన నైపుణ్యాలు పెంపొందించాలి.
- వివిధ వ్యక్తులు, తోటి వారు చేసిన మంచి పనులను ప్రశంసించగలిగే వైఖరిని నిర్మాణం చేయాలి.
- దయ, ప్రేమ, వంటి మానవతా విలువలు పిల్లల్లో కల్పించాలి.

# వార్షిక ప్రణాళిక

# Annual Plan

# వార్షిక ప్రణాళిక

1.తరగతి:

2.సబ్జక్టు:

3.అవసరమైన పీరియడ్ల సంఖ్య:

అ) మొత్తం పీరియడ్లు:

ఆ) బోధనాభ్యసనకు అవసరమైన పీరియడ్లు:

# 5. మాసవారీగా యూనిట్ల విభజన ప్రణాళిక:

| మాసం | యూనిట్ పేరు | పీరియడ్ల సంఖ్య | వనరులు | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| జూన్ | 1..... | | | |
| జూలై | 2..... | | | |
| | | | | |

6. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:

7. ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు:

# నమూనా వార్షిక ప్రణాళిక

I. తరగతి: 8వ

II. సబ్జక్టు: సాంఘిక శాస్త్రం

III. సంవత్సరంలో సబ్జక్టుకు కేటాయించబడిన మొత్తం పీరియడ్లు: 10

IV. పాఠం ద్వారా ఆశించే సామర్థ్యాలు:

## 1) విషయావగాహన

- పిల్లలు కింది భావనలకు సంబంధించి వివరించడం, ఉదాహరణలివ్వడం, కారణాలు చెప్పడం, పోలికలు, భేదాలు, వర్గీకరించడం చేయగలగాలి. పటాల ఉపయోగం, వివిధ కాలాలలో పటాల మార్పులు, ఉష్ణోగ్రతల్లో మార్పులు, కాలాల క్రమాన్ని ప్రభావితం చేసే అంశాలు, ధృవప్రాంతాల జీవన విధానం, వివిధ రకాల అడవులు, అడవులకు-గిరిజనులకు ఉండే సంబంధాలు,

ఖనిజాల వెలికితీత ప్రక్రియ, వస్తు మార్పిడి పద్ధతి, బ్యాంకింగ్ నిర్వహణ, వృత్తులలో మార్పులు-జీవన విధానం, పౌష్టికాహార పరిస్థితి, కౌలుదారు చట్టాలు, స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటాలు, రాజ్యాంగ చట్టాలు, ఏకీకృత న్యాయవ్యవస్థ, జీవించే హక్కు, లౌకికతత్వం, కళలు-కళాకారులు, సినిమా, క్రీడలు, విపత్తుల వంటి భావనలను విద్యార్థులలో సాధించగలగాలి.

## 2) పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- పాఠ్యాంశాలలోని భావనలను చదివి, అర్థం చేసుకొని, వాటిపై విద్యార్థులు తమ అభిప్రాయాన్ని చెప్పగలగాలి.

## 3) సమాచార నైపుణ్యాలు:

- సామాజిక శాస్త్రాల విధానాలన్నింటిని పాఠ్యపుస్తకాలే చర్చించలేవు. ఉదాహరణకు పట్టణ ప్రాంతాల్లోని పిల్లలు తాము ఎన్నికైన ప్రజాప్రతినిధుల గురించి, పల్లె ప్రాంతాల్లో చెరువుల గురించి సమాచారం సేకరించవచ్చు. విద్యార్థులు పాఠ్యాంశాలలోని భావనలను మరింత తెలుసుకోవడానికి అవసరమైనచోట సమాచారాన్ని సేకరించగలగాలి. సేకరించిన సమాచారాన్ని క్రోడీకరణ, విశ్లేషణ చేయగలగాలి.

## 4) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన

- తమ జీవన ప్రమాణాలను వివిధ ప్రాంతాల, వివిధ కాలాల ప్రజల జీవన ప్రమాణాలతో పోల్చేలా చేయగలగాలి.

## 5) పట నైపుణ్యాలు

- పిల్లలు పాఠ్యాంశాలలోని పటాలను గీయగలగాలి. ప్రదేశాలను పటంలో గుర్తించగలగాలి. పటాలను చదవగలగాలి.

## 6) ప్రశంస, సున్నితత్వం

- భాష, సంస్కృతి, కులం, మతం, స్త్రీ–పురుషుల విషయాలలో మన దేశంలోని వైవిధ్యతను గుర్తించగలగాలి. వీటిపట్ల సున్నితత్వం ప్రదర్శించగలగాలి. అలాగే రాజ్యాంగ విలువలు అలవర్చుకోవాలి. సమస్యలపట్ల ప్రతిస్పందించి కరపత్రాలు, నినాదాలు, ఉత్తరాలు రాయగలగాలి.

# V. వార్షిక ప్రణాళిక (నెల మరియు పాఠాల వారీగా)

| నెల | యూనిట్/ పాఠం | పీరియడ్ల సంఖ్య | బోధనా వనరులు, సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| జూన్ | పటాల అధ్యయనం, విశ్లేషణ | 10 | • సుమేరియన్, బాబిలోనియన్ పటాలు మట్టితో తయారు చేసిన నమూనాలు<br>• స్వాతంత్ర్యానికి పూర్వపు భారతదేశ పటం<br>• అట్లాస్<br>• 2011 జనాభా లెక్కలు | కార్యశాల: సాంకేతాల చార్టు నమూనాలు తయారు చేయడం. |

| | | | | |
|---|---|---|---|---|
| జూలై | సూర్యుడు - శక్తివనరులు | 10 | • ఉష్ణమాపకం<br>• ప్రపంచ పటం<br>• గ్రాఫ్‌లు<br>• హరితగృహాల చిత్రాలు | • క్షేత్ర పరిశీలన<br>• ప్రపంచ జనాభా దినోత్సవం |

| | | | | |
|---|---|---|---|---|
| జూలై/ ఆగష్టు | బ్రిటిష్, నిజాంల పాలనలో భూస్వాములు, కౌలుదార్లు | 8 | • హైద్రాబాద్ పటం<br>• ఇండియా పటం<br>• కౌలుదారున్ని పాఠశాలకు ఆహ్వానించి మాట్లాడించడం | |

| | | | | |
|---|---|---|---|---|
| ఆగష్టు | దృవప్రాంతాలు | 7 | • ప్రపంచ పటం, గ్లోబు, చిత్రాలు | స్వాతంత్ర్య దినోత్సవం |
| ఆగష్టు / సెప్టెంబర్ | జాతీయోధ్యమం తొలిదశ – 1885-1919 మలిదశ 1919-1947 | 7 | • భారతదేశ పటం<br>• టైం లైన్ చార్టు<br>• చిత్రాలు<br>• నినాదాలు<br>• జాతీయగేయాలు | క్విజ్ పోస్టర్ తయారీ |

| | | | | |
|---|---|---|---|---|
| సెప్టెంబర్ | అడవులు– వినియోగం, సంరక్షణ | 8 | • అటవీ ఉత్పత్తులు<br>• ఆంధ్రప్రదేశ్ పటం<br>• అటవీశాఖ బ్రోచర్స్ | •ఉపాధ్యాయ దినోత్సవం<br>•అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం |
| సెప్టెంబర్ | ఖనిజాలు – గనుల త్రవ్వకం | 8 | • ముడి ఖనిజాలు<br>• ఆంధ్రప్రదేశ్ పటం<br>• దినపత్రికల కటింగ్స్ | |

| | | | | |
|---|---|---|---|---|
| సెప్టెంబర్/ అక్టోబర్ | హైద్రాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం | 6 | • హైద్రాబాద్ పటం<br>• స్థానిక కథలు<br>• స్థానిక వ్యక్తులను పిలిచి అనుభవాలను చెప్పించడం | •మహాత్మాగాంధీ మరియు లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి |

| | | | | |
|---|---|---|---|---|
| అక్టోబర్ | ద్రవ్యం, బ్యాంకింగ్ | 6 | • కరెన్సీ–నాణేలు<br>• చెక్కు, డ్రాఫ్ట్<br>• నగదు జమ స్థానం<br>• నగదు తీసుకొనే స్థానం<br>• పాసు పుస్తకం<br>• ఎ.టి.ఎం. కార్డు<br>• అకౌంట్ తెరవడానికి సారం | •యు.ఎన్.ఓ దినోత్సవం<br>•క్షేత్ర సందర్శన |

| | | | | |
|---|---|---|---|---|
| నవం బర్ | జీవనోపాదులు – సాంకేతిక విజ్ఞాన ప్రభావం | 6 | • వ్యవసాయ పనిముట్లు<br>• వ్యవసాయం-యంత్రాలు<br>• ఆధునాతన పరిశ్రమలు | •ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం<br>•క్విజ్ |
| నవం బర్ | ప్రజారోగ్యం – ప్రభుత్వం | 7 | • డాక్టరును పాఠశాలకు ఆహ్వానించడం<br>• ఫ్లో చార్టు | •క్షేత్ర సందర్శన (ఆరోగ్య కేంద్రం) |

| | | | | |
|---|---|---|---|---|
| నవంబర్ | భారత రాజ్యాంగం | 7 | • జాతీయ నాయకుల చిత్రాలు<br>• జాతీయ చిహ్నాలు<br>• రాజ్యాంగ ప్రతి | •బాలల దినోత్సవం |
| నవంబర్/ డిసెంబర్ | పార్లమెంట్– కేంద్రప్రభుత్వం | 8 | • పార్లమెంట్, రాష్ట్రపతి భవన చిత్రాలు<br>• భారతదేశ పటం<br>• 2011 జనాభా లెక్కలు | AIDS Day |

| | | | | |
|---|---|---|---|---|
| డిసెంబర్ | చట్టం, న్యాయం– ఒక సన్నివేశ అధ్యయనం | 7 | • F.I.R.<br>• Flow Chart<br>• పాఠశాలకు న్యాయవాదిని ఆహ్వానించడం | •అంతర్జాతీయ మానవ హక్కుల దినం |
| డిసెంబర్ | జమీందారీ వ్యవస్థ రద్దు | 6 | • కౌలుదారులను ఆహ్వానించడం<br>• భూదాన ఉద్యమ చిత్రాలు | •విద్యా విహార యాత్ర |

| | | | | |
|---|---|---|---|---|
| జన వరి | పేదరికం – అవగాహన | 8 | • BMI Chart<br>• MNREGA ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆహ్వానించడం<br>• కూలీలను ఆహ్వానించడం | • గణతంత్ర దినోత్సవం |
| ఫిబ్ర వరి | హక్కులు – అభివృద్ధి | 6 | • విద్యాహక్కు చట్టం ప్రతి | |

| | | | | |
|---|---|---|---|---|
| ఫిబ్రవరి | సాంఘిక మత సంస్కరణోద్యమాలు | 9 | • వివిధ ఉద్యమాల చిత్రాలు | • క్విజ్ |
| ఫిబ్రవరి | లౌకికతత్వం అవగాహన | 5 | • వివిధ ప్రార్థనా మందిరాల చిత్రాలు | ప్రార్థనా మందిరాల సందర్శన |

| | | | | |
|---|---|---|---|---|
| మార్చి | ఆధునిక కాలంలో కథలు, కళాకారులు | 7 | • స్థానిక కళాకారులను పాఠశాలకు ఆహ్వానించడం<br>• సంగీత వాద్య పరికరాలు | •ప్రపంచ మహిళా దినోత్సవం |
| మార్చి | సినిమా – ముద్రణా మాధ్యమాలు | 5 | • దినపత్రికలలోని సినిమాలు | |

| | | | | |
|---|---|---|---|---|
| మార్చి | క్రీడలు: జాతీయత, వాణిజ్యం | 7 | • వివిధ క్రీడోపకరణాలు | పాఠశాల దినోత్సవం |
| మార్చి / ఏప్రిల్ | విపత్తులు– నిర్వహణ<br><br>పునశ్చరణ | 6 | • దినపత్రికల క్లిప్పింగ్స్ | • బాబు జగ్జీవన్ రావ్ జయంతి, అంబేద్కర్ జయంతి దినోత్సవాలు |

| | | | | |
|---|---|---|---|---|
| మార్చి | క్రీడలు: జాతీయత, వాణిజ్యం | 7 | • వివిధ క్రీడోపకరణాలు | పాఠశాల దినోత్సవం |
| మార్చి / ఏప్రిల్ | విపత్తులు– నిర్వహణ | 6 | • దినపత్రికల క్లిప్పింగ్స్ | • బాబు జగ్జీవన్ రావ్ జయంతి, అంబేద్కర్ జయంతి దినోత్సవాలు |

**VI.** వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల

ప్రతిస్పందన

**VII.** వార్షిక ప్రణాళిక మరియు దాని అమలుపై

ప్రధానోపాధ్యాయుని సలహాలు మరియు

ప్రతిస్పందన